
మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయండి..

- ఎక్లాస్‌పూర్ వద్ద 50ఎకరాల స్థలం గుర్తింపు
- గత ప్రభుత్వం భూసేకరణ చేయకుండా నిర్లక్ష్యం
- కేంద్రం చొరవ చూపాలంటూ విన్నపం
- పార్లమెంట్‌లో గళం విప్పిన ఎంపీ డీకే అరుణ
- మహబూబ్‌నగర్ తొలి మహిళా ఎంపీగా పార్లమెంట్‌లోకి అడుగు


సభలో ప్రసంగిస్తున్న ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 8, ప్రభాతవార్త :** ఉమ్మడి పాలమూరు జిల్లాకు సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ పార్లమెంట్‌లో ప్రస్తావించారు. శుక్రవారం ఎంపీ జీరో అవర్‌లో నారాయణపేట జిల్లాలో సైనిక్ స్కూల్ ఆవశ్యకతను కేంద్ర దృష్టికి తీసుకెళ్లారు. సైనిక్ స్కూల్ ఏర్పాటుపై కేంద్రం చొరవ చూపాలని, పాఠశాల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. గతంలో నారాయణపేట జిల్లా ఎక్లాస్‌పూర్‌లో 50ఎకరాల భూమి అందుబాటులో ఉందని సైనిక్ స్కూల్ ఏర్పాటును వేగవంత చేయాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ డీకే అరుణ కోరారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో సైనిక్ స్కూల్ లేదని, ఏర్పాటు చేయాల్సి న ఆశ్యకత ఎంతైనా ఉందని సభ ద్వారా కేంద్ర రక్షణ శాఖ మంత్రికి వివరించారు. గతంలో ప్రజల అభ్యర్థన మేరకు కేంద్రం సైనిక్ స్కూల్ మంజూరు చేసినప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం స్థల సేకరణ చేయలేదని ఆరోపించారు. గత ప్రభుత్వం భూసేకరణలో నిర్లక్ష్యం కారణంగా పాఠశాల ఏర్పాటుకు అడుగు ముందుకు పడలేదన్నారు. కావునా పాఠశాల ఏర్పాటుకు చొరవ చూపాలని కోరారు. తొలి సమావేశాల్లోనే మాట్లాడే అవకాశం కల్పించినందుకు స్పీకర్‌కు ఎంపీ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా 2047వరకు మోడీ లక్ష్యం వికసిత్ భారత్ లక్ష్య సాధనే ధ్యేయంగా అడుగులు వేస్తామన్నారు. మోడీ ఒక విజనరీ నాయకుడని, ఆయన ఆశీస్సులు, ప్రజల దీవెనలతో తాను ఎంపీగా గెలిచానంటూ పేర్కొన్నారు. తనను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలకు సభా ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

**పియు వన మహోత్సవంలో కలెక్టర్ విజయేంద్రబోయి**



పియులో మొక్క నాటుతున్న కలెక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధులు

## వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు జెపీ సభ్యురాలిగా

# ఎంపీ డీకే అరుణ

- తెలంగాణ నుంచి ఇద్దరికే చాన్స్



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 8, ప్రభాతవార్త :** వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం జేపీసీ ఏర్పాటు చేసింది. జేపీలో మొత్తం లోక్ సభ నుంచి 21మందికి అవకాశం రాగా తెలంగాణ నుంచి ఇద్దరికీ చాన్స్ దొరికింది. అందులో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ఒకరు. అయితే జేపీసీలో పాల్గొనబోయే మరో 10మంది రాజ్యసభ ఎంపీల పేర్లను త్వరలోనే ఖారారు చేయనున్నట్లు సమాచారం.

# టీచర్లపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం..

- పిల్లలకు క్రమశిక్షణ నేర్పడం లేదని అసహనం..
- 19మంది విద్యార్థులకు ముగ్గురు టీచర్లేంచేస్తున్నారని నిలదీత..
- గోప్లాపూర్‌లో స్వచ్ఛదనం.. పచ్చదనం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి..


ప్రాథమిక పాఠశాల విద్యార్థుల్ని వివరాలు అడిగి తెల్సుకుంటున్న కలెక్టర్

**భూత్పూర్,ఆగష్టు 9,ప్రభాతవార్త :** అది ఒక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల..విద్యార్థులేమో 19మంది..ఉపాధ్యాయులేమో ముగ్గురు..19మందిలో నాల్గొవంతు విద్యార్థులకు యూనిఫాంలే లేవు..అది మధ్యాహ్నం భోజన సమయం..వరండాలో విద్యార్థుల భోజనాలు..చిందర వందరగా అన్నం మెతుకులు నేలపై పడి ఉండడం..దాన్ని విద్యార్థులు తొక్కుకుంటూ నడవడం..టీచర్లేమో లోపల భోజనాలారగిస్తుండడం..అప్పుడే జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి పాఠశాలకు రావడం.. పరిస్థితిని చూసిన కలెక్టర్‌కు ఆగ్రహం..ముగురు టీచర్లుండి 19మంది పిల్లలను పట్టించుకోరా..? అని కలెక్టర్ టీచర్లపై మండిపాటు.ఇది భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు గోప్లాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సీన్..జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి శుక్రవారం భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు గోప్లాపూర్ లో ప్రభుత్వ పరంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం..పచ్చదనం..పరిశుభ్రత ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థుల నడవడికను చూసి అసహనం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ నేర్పడంలేదా..టీచర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం విద్యార్థులకు పంపిణీ చేస్తున్న ఏకరూప దుస్తుల్ని విద్యార్థు లందరూ ధరించడంలేదని మండిపడ్డారు.19మంది విద్యార్థులను కూడా సరిగ్గా చూడకపోతే ఎలా..? విద్యార్థులకు సదాచార,మంచి అలవాట్లు(హైజీనిక్ హ్యాబిట్స్)నేర్పడంలేదా..? అని టీచర్లపై మండిపడ్డారు.

### మొక్కలు నాటిన కలెక్టర్ విజయేంద్ర బోయి..

గోప్లాపూర్ పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం.. పచ్చదనం ముగింపు కార్యక్రమానికి జిల్లా కల్టెక్టర్ విజయేంద్ర బోయి హాజరై మొక్కలు నాటారు.నాటిన మొక్కల్ని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని అధికారులు, ఉద్యోగులను కలెక్టర్ ఆదేశించారు.పచ్చదనంతో పల్లెలు స్వచ్ఛదనం కల్గి ఉంటాయని కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### కిరాణా షాపు యజమానిపై కలెక్టర్ మండిపాటు..

కలెక్టర్ విజయేంద్ర బోయి గోప్లాపూర్ పట్టణ వీధులను పరిశీలించారు. రోడ్డుపై చెత్త,చెదారాన్ని పడేస్తున్న ఇళ్లయజమానులకు తగిన సూచన లిచ్చారు.అనంతరం రమేష్ అనే కిరాణా షాపు యజమాని షాపు ముందు చెత్త,బిస్కెట్ ప్యాకెట్ కవర్లు పడి ఉండడం చూసి డస్ట్‌బిన్ వాడాలని,పరిశుభ్రత పాటించకుంటే తగిన జరిమానా చెల్లించాల్సి ఉంటుందని, షాపు యజమాని రమేష్‌పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### నర్సరీని పరిశీలించిన కలెక్టర్ విజయేంద్ర బోయి..

గోప్లాపూర్‌లో ఏర్పాటు చేసిన మొక్కల పెంపకం నర్సరీని కలెక్టర్ విజయేంద్ర బోయి పరిశీలించారు.నర్సరీలో ఏఏ మొక్కల పెంపకం చేపట్టారో నిర్వహకుల్ని కలెక్టర్ అడిగి తెల్సుకున్నారు.పండ్ల మొక్కలతో పాటు ఏపుగా పెరిగి నీడనిచ్చే చెట్లను పెంచాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట భూత్పూర్ పట్టణ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్, ఫ్లోర్ లీడర్,మూడోవార్డు కౌన్సిలర్ తూము శ్రీనివాస్‌రెడ్డి,మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి,మేనేజర్ శంకర్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అయూబ్‌ఖాన్‌లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు మొహ్మద్ సాధిక్,మేకల సత్యనారాయణ,రాము రాథోడ్,పులగుర్ల మల్లేష్ ఇతర నాయకులు హరియా నాయక్,పట్నం శ్రీశైలంతో పాటు మున్సిపాలిటీ మున్సిపాలిటీ ఏఈ పుష్పలత,ఆర్పీ సువర్ణ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి


చెత్త రోడ్డుపై వేయకూడదని కిరాణ యజమాని రమేష్‌ను హెచ్చరిస్తున్న కలెక్టర్

# చెంచుల అభివృద్ధికి విద్యే మూలం...

- చెంచుల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది...
- మన్ననూరు ఐడీటీఏ ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం
- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

**అచ్చంపేట, ఆగస్టు 09 ప్రభాతవార్త:** ఆదివాసీల అభ్యున్నతికి నిరంతరంగా కృషి చేస్తున్నామని, గిరిజనుల అభివృద్ధికి విద్యతోనే అభివృద్ధి సాధ్యమని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావతో సంతోష్ అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని అమ్రాబాద్ మండలం మన్ననూరు ఐటీడీఏ చెంచు గిరిజన భవన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ బదావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణలు ముఖ్య అతిథులుగా హాజయ్యారు. కలెక్టర్ బదావత్ సంతోష్ ముందుగా మున్ననూరు అంబేద్కర్ చౌరస్తా వద్ద ర్యాలీని ప్రారంభించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిజన భవన్ ఆవరణలో ఏర్పాటు చేసిన చెంచులక్ష్మి, కొమురంభీంల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిజనుల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు డోలు, వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తూ గిరిజన భవనానికి చేరుకున్నారు. గిరిజన, చెంచు విద్యార్థినీ, విద్యార్థులు గిరిజన ఆదివాసీ సంప్రదాయాలతో చేసిన నృత్యాలు ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల్లో పనిచేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచి గిరిజన, చెంచు ఉపాధ్యాయ, ఉద్యోగస్తులను శాలువా, మెమెంటోలతో కలెక్టర్, ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. అనంతరం గిరిజన భవన్ వేడుకల్లో కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ ఆదివాసులకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 2004 నుంచి ఆదివాసీ దినోత్సవం జరపడం ప్రారంభించారన్నారు. ఆదివాసుల హక్కుల కోసం కొమురంభీం లాంటి వారు చాలామంది యోధులు గతంలో పోరాడినారని, తమ యొక్క హక్కులను సాధించుకునేందుకు వారు అనేక పోరాటంలో పాల్గొన్నారు. ఆదివాసీల హక్కుల గురించి చర్చించుకోవడానికి ఈ ఆదివాసి దినోత్సవం జరుపుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా ఆదివాసీ గిరిజనులు అందరు చదువు మీద ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. మంచిగా చదువుకుంటే భవిష్యత్తు తరాలకు మనం మార్గదర్శకంగా నిలబడుతామన్నారు. ఈ పోటీ ప్రపంచంలో చదువు యొక్క ప్రాముఖ్యత తెలుసుకొని ముందుకు సాగాలని అత్యున్నతమైన గౌరవమైన పోస్టుల్లో ఆదివాసీ బిడ్డలు నిలువాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గిరిజన, చెంచుగూడానికి రోడ్డు నిర్మించి విద్య, వైద్యం, మెరుగైన వసతుల కల్పించే దిశగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఆదివాసీల అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మూడు కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వచ్చే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నాటికి ఆదివాసీ భవనానికి ప్రహరిగోడ, కిచెన్ షెడ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోహిత్ గోపిడి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, అచ్చంపేట ఆర్డీఓ మాధవి, జిల్లా చెంచు సేవా సంఘం అధ్యక్షులు నాగయ్య, నాయకులు దాసరి శ్రీనివాసులు, రాజేంద్రప్రసాద్, శంకరయ్య తదితరులు ఉన్నారు.

# గుర్రం గడ్డ దీవికి బోటును ప్రారంభించిన ఎమ్మెల్యే


బోటులో బీరెల్లి నుండి గుర్రం గడ్డకు ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే నాయకులు

**గద్వాల, ఆగష్టు 9 ప్రభాతవార్త:** జోగుళాంబ గద్వాల జిల్లా బీచుపల్లి లోని పవిత్రమైన కృష్ణనది ఒడ్డున కృష్ణమ్మ తల్లికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుర్రం గడ్డ ప్రజల కొరకు ఏర్పాటు చేసిన బోటును ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాయకులు ప్రజలతో కలిసి కాసేపు బోటులో ప్రయాణించారు. ఎమ్మెల్యే కి, మాజీ సర్పంచుకు మత్స్యకారుల శాఖ అధికారాలు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గుర్రం గడ్డ గ్రామంలోని నివసిస్తున్న ప్రజలకు రాకపోకల కొరకు బోటును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు వివిధ రకాల పనులపైన, వ్యవసాయానికి సంబంధించిన పరికరాలను ఎరువులను కొనడానికి గద్వాలకు రావడానికి కృష్ణనదిలో వారి కోసం బోటును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కోకుండా వారికి కోసం బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసరాన్ని బట్టి బోటును ఉపయోగించుకోవాలని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నది. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. త్వరలోనే బ్రిడ్జి నిర్మాణం పనులను ప్రారంభించి ప్రజలకు త్వరలో రాకపోకలను అందుబాటులో వచ్చే విధంగా ప్రభుత్వం తరపున కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణరెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, రమేశ్ నాయుడు, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ సర్పంచు బాలకృష్ణరెడ్డి, మత్స్యకారుల శాఖ జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, నీలేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఐఓబి రీజనల్ మేనేజర్‌తో సమావేశమైన మంత్రి జూపల్లి


హైదరాబాదులో రైతు రుణామాఫీ సమస్యపై ఐ.ఓ.బి రీజనల్ మేనేజర్ తో సమావేశమైన మంత్రి జూపల్లి

**వీపనగండ్ల ఆగష్టు 9 ప్రభాతవార్త :** ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ రిజనల్ మేనేజర్ తో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం నాడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీపనగండ్ల ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు లో రైతుల రుణమాఫీ సమస్యపై ఆయన గత బుధవారం నాడు బ్యాంకు మేనేజర్ తో సమావేశం అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేస్తున్న 2 లక్షల రుణమాఫీలో భాగంగా మొదటి విడతలో విడుదల చేసిన లక్ష రూపాయల రుణమాఫీ రైతులకు ఖాతాలో జమ కాకపోయేసరికి రైతులు మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని మేనేజర్ ను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సాంకేతిక కారణాల రీత్యా అది రైతుల ఖాతాలోకి అమౌంట్ జమ కాలేదని త్వరితగతిన జమ అయ్యే విధంగా చూస్తామని మేనేజర్ తెలియజేశారు. దీనితో పాటు బ్యాంకులో 1,50,000 2 లక్షల రూపాయల రుణమాఫీ ఎంతమందికి రైతుల ఖాతాలోకి జమవుతున్నాయని ఎంత మంది రైతులకు జరుగుతుంది. రుణమాఫీ అని తెలుసుకున్నారు. అంతేకాక ప్రభుత్వము ఏదైతే 2018 డిసెంబర్ 9 కటప్ డేట్ ప్రకటించిందో అదే కాకుండా అంత కన్నా ముందు నుంచి కూడా ఉన్న ఎన్పీఏ లోన్ల విషయాని కూడా ఆయన తెలుసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని అన్నింటిని క్రోడికరించి రివిజనల్ మేనేజర్ తో కలిసి చర్చించనున్నట్లు ఆయన తెలియజేశారు. దానితో శుక్రవారం నాడు హైదరాబాదులోని రివిజనల్ మీదతో సమావేశమై ఐఒబి లో తల్తెత్తిన సాంకేతిక సమస్యలపై ఆయన చర్చించారు. అంతకన్నా ముందు వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే రైతుల ఖాతాలో పడవలసిన సాంకేతిక లోపం ఉన్న లక్ష రూపాయల రుణమాఫీ ఈ రెండు మూడు రోజుల్లో పడే విధంగా ప్రయత్నం చేస్తామని మంత్రికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. దానితోపాటు వివిధ రకాలైన అనివార్య కారణాలవల్ల రైతులు తీసుకున్న వ్యవసాయ పెండింగులో ఉన్న ఎన్ పి ఏ రుణాలను కూడా పరిశీలించాలని ఆయన దృష్టికి తీసుకురాగా రెండు లక్షల రుణమాఫీ తర్వాత వాటిని కూడా పరిశీలిస్తామని ఆయన తెలియజేసినట్లు తెలిపారు రుణ ఖాతాల విషయంలో ప్రభుత్వం అందిస్తున్న రుణామాఫీ అర్హులైన ప్రతి రైతుకు అందే విధంగా ఎవరికి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆయనతోపాటు రీజనల్ మేనేజర్ దగ్గర సమావేశమైన రైతు రైతుబంధు వీపనగండ్ల మండల మాజీ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య కూడా పాల్గొన్నారు.

# చెక్కుల పంపిణీలో వాగ్వివాదం..

**చెక్కుల పంపిణీలో మాకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యేతో గొడవ**

**కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకుల గొడవతో ఇబ్బందులు పడ్డ మహిళ లబ్ధిదారులు**


ఎమ్మెల్యేతో వాగ్వాదానికి దిగిన కాంగ్రెస్ నాయకులు

**ఇటిక్యాల ఆగష్టు 9 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణలక్ష్మి , షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసేందుకు శుక్రవారం మధ్యాహ్నం అల్లంపూర్ బిఆర్ఎస్‌పార్టీకి చెందిన ఎమ్మెల్యే విజయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు సింగిల్ విండో చైర్మన్ రంగారెడ్డితో కలిసి ఇటిక్యాల మండలానికి మంజూరైన 27మందికి చెక్కులను మొదటగా పంపిణీ చేశారు. అనంతరం ఎర్రవల్లి మండలానికి మంజూరైన చెక్కులను పంపిణీ చేస్తుండగా అదే ఎర్రవల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, పార్టీ ముఖ్య నాయకులు నీలి శ్రీనివాసులు, పోతురాజు సోమనాద్రి, ఈదన్న నాయుడు మరి కొంత మంది కాంగ్రెస్ నాయకులు కలిసి సమావేశపు హాల్లోకి వచ్చి మాప్రభుత్వంలో చెక్కులు లబ్దిదారులకు మంజూరు అయ్యయని మాకు సమాచారం ఇవ్వకుండా ఎలా పంపిణీ చేస్తారని ఎమ్మెల్యే విజయుడుతో వాగ్వివాదానికి దిగారు. పదవులు లేని మాయ ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, ఆహ్వానించి చెక్కులను పంపిణీ చేస్తున్నారని అధికార పార్టీకి చెందిన మాకు ఎందుకు అవకాశం కల్పించలేదని ఎమ్మెల్యేను నిలదీశారు. దీంతో కొంతసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఆ తర్వాత కాంగ్రెస్ నాయకులతో చెక్కును పంపిణీ చేయించారు. అనంతరం చెక్కుల పంపిణీ ముగిశాక ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీలో కూడా రెండు పార్టీల నాయకుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో స్థానిక ఎస్సై వెంకటేశ్ అక్కడికి చేరుకుని ఫోటో కాల్ ప్రకారం ఎమ్మెల్యే, చైర్మన్ మాత్రమే చెక్కులను పంపిణీ చేస్తారని లోపల ఉన్న రెండు పార్టీలకు చెందిన నాయకులు బయటకు వెళ్లిపోవాలని ఆదేశించి అందరిని బయటకు పంపించి వేయడంతో అధికారులు మహిళలు ఊపిరి పీల్చుకున్నారు. ఏది ఏమైనా చెక్కుల పంపిణీలో శుక్రవారం ఇటిక్యాలలో చోటు చేసుకున్న పరిణామాల వల్ల ఉదయం 12 గంటలకు మండల కేంద్రానికి వచ్చిన రెండు మండలాలకు చెందిన మహిళల లబ్ధిదారులు సాయంత్రం వరకు ఇబ్బందులు పడ్డారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి..

**స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పరిశీలనలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**


రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

**కొత్తకోట ఆగష్టు 9 ప్రభాతవార్త :** సీజనల్ వ్యాధుల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీలోని 14 వ వార్డులోని ఎస్సీ కాలనిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు ఎంత వరకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో ఇంటి ముందు ఎటువంటి నీళ్ల నిల్వ కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటలని అలాగే అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం వానాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ విష జ్వరాలు వస్తాయని వాటి నుండి కాపాడుకునేందుకు సంబంధిత బృందంతో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. మన ఇంటి చుట్టుముట్టు మురుగు నీరు నిల్వ ఉండకుండా

- మిగతా4లో..

## ఆర్పిలకు కనీస వేతనం ఇవ్వాలని ఎమ్మెల్యేకు, కలెక్టర్‌కు వినతి

**కొత్తకోట ఆగష్టు 9 ప్రభాతవార్త :** ప్రభుత్వ పథకాలు తమ వంతుగా ప్రజలకు చేరువ చేస్తూ పనిచేస్తున్న ఆర్పి రిసోర్స్ పర్సన్ లకు కనీస వేతనము 26,000 నెలకు ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి వినతి పత్రం అందజేశారు. ఆర్పిలకు పని ఒత్తిడితో పాటు వేతనాలు గిట్టుబాటు కావడం లేదని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ప్రభుత్వం ద్వారా వేతనాలు పెంచాలని ఎమ్మెల్యేను కోరారు. 10 లక్షలు ఇన్సూరెన్స్ సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్ ప్రభుత్వం చే ఐడి కార్డులను హెల్త్ కార్డులను పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని మూడు నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బలి నిక్సన్, ఆర్పిలు పి జగదీశ్వర్ రెడ్డి, లావణ్య, సౌజన్య, పి సుజాత, ఏ పద్మ, పి సోనీ,కె లక్ష్మి, యాస్మిన్, స్వప్న, అంజున్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే, కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్పీలు

## ఆయుర్వేద వైద్య శిబిరం విజయవంతం

**ఆత్మకూర్ ఆగష్టు 9 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం రోజు ఏర్పాటు చేసిన ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా కొనసాగింది. జాతీయ ఆయుష్ మిషన్ 2024 పథకం ద్వారా పట్టణంలో వృద్ధులకు ఆరోగ్య సేవలు అందించేందుకుగాను ప్రత్యేకంగా ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరం జిల్లా నిర్వాహకులు డాక్టర్ జోషిరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి జాతీయ ఐస్ మిషన్ పథకం ద్వారా రోగుల సమస్యలు గుర్తించి వృద్ధులకు వైద్య సేవలు విస్తృతంగా అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లుగా ఆయన వెల్లడించారు ప్రధానంగా ఉచిత వైద్య శిబిరంలో వృద్ధులకు సంబంధించిన మూత్రపిండాలు నరాల బలహీనతలపై ప్రత్యేక దృష్టిసారించి వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లుగా ఆయన తెలిపారు ఆత్మకూరులో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా కొనసాగినందుకు వైద్య సిబ్బందికి నిర్వాహకులకు ప్రత్యేకంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో అవసరం

**వీపనగండ్ల ఆగష్టు 9 ప్రభాతవార్త :** మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో అవసరమని వాటిని నాటడంవల్ల మానవ వనరుల అభివృద్ధికి దోహద పడతాయని వీపనగండ్ల ప్రత్యేక అధికారి సుధాకర్ ఎంపీడీఓ శ్రీనివాసులు తెలియజేశారు.వారు బుధవారం నాడు వీపనగండ్ల మండల కేంద్రంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు డంపింగ్ యార్డ్‌తో పాటు వివిధ కేంద్రాలలో మొక్కలు నాటి వాటి యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ప్రతి మనిషి ఒక మొక్కను నాటడం వల్ల ప్రకృతిలో గాలి కలుషితం కాకుండా మానవ మనుగడకు ఉపయోగపడుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామాలలో నాలుగు రోజులు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. దీని ప్రతి ఒక్కరి బాధ్యతగా మొక్కల పెరుగుదలకు చెట్ల వినాశానాన్ని కోరుకోకుండా సహకరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ తో పాటు పంచాయతీ అంగన్వాడీ ఆశ అధికారులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న స్పెషల్ అధికారి, ఎంపీడీఓ

## కాపీయింగ్‌కు పాల్పడితే చర్యలు

**రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 09 ప్రభాతవార్త :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో శుక్రవారం పిజి 5 సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి.ఎంఎస్‌సి రసాయనశాస్త్రం, వృక్షశాస్త్రం,జంతుశాస్త్రం, భౌతికశాస్త్రం, ఎంఎ తెలుగు,రాజనీతిశాస్త్రం, ఆంగ్లం ఆర్థికశాస్త్రం మొదలగు సబ్జెక్టుల లో పిజి చివరిసెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. ఈ మేరకు రిజిస్ట్రార్ డా. మధు సూదన్‌రెడ్డి యూనివర్సిటీ పిజి పరీక్షకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు బార్ కోడ్‌పై వివరాలు సరి చూసుకోవాలని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాల ని, విద్యార్థులు చూచిరాతకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. పియు పరిధిలో 7 పరీక్ష కేంద్రాలలో పిజి పరీక్షలు జరుగుతున్నాయని పరీక్షల నియంత్రణ అధికారి డా.రాజ్‌కుమార్ తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్ డా.చంద్రకిరణ్,వైస్ ప్రిన్సిపాల్ డా.కృష్ణయ్య, రిజిస్ట్రార్ ఉన్నారు.



పరీక్షా సరళిని పరిశీలిస్తున్న రిజిస్టర్ డా. మధుసూదన్‌రెడ్డి

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు

**శాశ్వత అధ్యాపకులను నియమించాలని వినతి**

**మక్తల్ టౌన్,ఆగష్టు 09 ప్రభాతవార్త :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమస్యలను పరిష్కరించాలని పిడిఎస్‌యు ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. భాస్కర్, జిల్లా కార్యదర్శి అజయ్‌లు మాట్లాడుతూ కళాశాలను ఏర్పాటు చేసి సంవత్సర కాలం గడిచిపోయినా ఇప్పటి వరకు ఎటువంటి నియామకాలు చేపట్టడం లేదని విద్యార్థులకు కనీసం కూర్చోవడానికి బెంచీలు కరువయ్యాయని వచ్చిన విద్యార్థులు నేలపై కూర్చొని పాఠాలు వింటున్నారు. గదులలో బోర్డులు లేవు రెగ్యులర్ ప్రిన్సిపాల్ లేదు, ఉన్న అధ్యాపకులచే పాఠాలు బోధన కొనసాగుతుంది. మరుగుదొడ్లు, టాయిలెట్స్, మంచినీటి సౌకర్యం, లైబ్రరీ, ప్రయోగశాలలు నిర్మాణం చేపట్టడం లేదు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని లేని ఎడల ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు నవీన్, గోపి, నరేష్, అంబ్రేష్, నవీన్, శ్రీకాంత్, నర్మదలు పాల్గొన్నారు.




వినతి పత్రం సమర్పిస్తున్న పిడిఎస్‌యు నాయకులు

## ప్రతి ఇంటికి రెండు మొక్కలు నాటండి

**స్వచ్ఛదనం పచ్చదనంలో భాగస్వాములు కండి**

**కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి**

**జడ్చర్ల,ఆగష్టు 09 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఇంటికి రెండు మొక్కలు నాటి సంరక్షించాలని జడ్చర్ల మున్సిపాలిటీలోని 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 24వ వార్డులో మొక్కలు నాటి నీళ్లు పోశారు. పచ్చదనం ఉంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాలు పంచుకోవాలని కోరారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ప్రజలు చెత్తను వేరు చేసి మున్సిపాలిటీ సిబ్బందికి అప్పగించాలన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ప్రభుత్వం ప్రారంభించిన ఐదు రోజుల స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నేటితో ముగియనుందని, కార్యక్రమం నిరంతరంగా కొనసాగించాలని, ప్రతి ఒక్కరు భాగస్వాములై స్వచ్ఛ జడ్చర్లగా మార్చేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి

# మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఆత్మకూర్ ఆగష్టు 9 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణం, పట్టణ పరిసర ప్రాంతంలోని బిజెపి క్యాంప్ ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి నర్సరీలను ప్రత్యేకంగా సందర్శించి మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం సీజన్లో ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్నటువంటి ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించేందుకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. అంతకుముందుగా మండలంలోని బాలకృష్ణపురం గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు. అనంతరం పరిధిలోని ఒకటవ వార్డులో కలియ తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. మొక్కలను అందుకున్న ప్రజలు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా మొక్కలను సంరక్షించుకోవాల్సిన బాధ్యతను విధిగా నిర్వర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒకటో వార్డులోని అంగన్వాడీ కేంద్రాలను కూడా ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రివికుమార్ యాదవ్ ,మున్సిపల్ కమిషనర్ నాగరాజు ,వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ,ఆత్మకూర్ తహశీల్దార్ రాజు ,మండల ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు రామకృష్ణ, చిన్నయ్య ,తబస్సుం బేగం ,అశ్విని కుమార్ తదితరులతో పాటుగా పలువురు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






ఆత్మకూరులో మొక్కలు పంపిణీ చేస్తున్న కలెక్టర్ మున్సిపల్ చైర్‌పర్సన్

# స్వతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పాత్ర కీలకం..

- డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్
- ఘనంగా క్విట్ ఇండియా దినోత్సవం
- పాల్గొన్న ఎంఎఫ్‌సిసి ఒబేదుల్లా

**కొత్వాల్, చైర్మన్ ఆనంద్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 09 ప్రభాతవార్త :** స్వతంత్ర భారత పోరాటంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పాత్ర కీలకమని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ కమిటి జిల్లా అధ్యక్షుడు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. క్విట్ ఇండియా డే పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జిఎంఆర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తేవడంలో కాంగ్రెస్ పార్టీ కీలకపాత్ర పోషించిందని తెలిపారు. స్వాతంత్రానికి పూర్వం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉప్పుసత్యాగ్రహం, నిరాహార దీక్షలు, క్విట్ ఇండియా ఉద్యమం లాంటి పెద్ద పెద్ద ఉద్యమాల ద్వారా బ్రిటీష్ వారిని ఈ దేశం నుండి తరిమికొట్టేందుకు మహాత్మాగాంధీతో కలిసి పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్ లాంటి ఎంతో మంది మహనేతలు చేసిన వీరోచిత పోరాటమే క్విట్ ఇండియా ఉద్యమం అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మహబూబ్‌నగర్ జిల్లా, దేవరకద్ర, మహబూబ్‌నగర్ నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్, నాయకులు

# పర్యావరణ పరిరక్షణనే స్వచ్ఛదనం-పచ్చదనం ముఖ్య లక్ష్యం

**మాజీ జెడ్పీ చైర్ పర్సన్ గద్వాల**

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య**

**గద్వాల ఆగష్టు 8 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణనే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ముఖ్య లక్ష్యమని జడ్పి మాజీ చైర్మన్ సరిత తిరుపతయ్య మున్సిపల్ చైర్మన్ కేశవ్‌లు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ జెడ్పి చైర్‌పర్సన్ గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య ఆధ్వర్యంలో శుక్రవారం దౌదర్పల్లి దౌల్ సాబ్ దర్గా దగ్గర స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రతి ఇంట్లో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. మొక్కలు ప్రజలకు పంపిణీ చేసి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అందుకే ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ద్వారా పల్లెలు, పట్టణాలు శుభ్రంగా ఉంటాయని, దాని వల్ల కాలుష్యం తగ్గే అవకాశం ఉంటుందని ఈ కార్యక్రమాన్ని సిఎం రూపొందించారన్నారు. మనమందరం కూడా మొక్కలు ఎక్కువగా నాటాలన్నారు. అప్పుడే కాలుష్యాన్ని నియంత్రించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం పట్టణ అధ్యక్షుడు ఇసాక్, ధరూర్ జడ్పిటిసి పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అనిత, నర్సింహులు, డిటిడిసి వెంకట్రామిరెడ్డి, మధుసూదన్ బాబు, జయమ్మ, కోటేశ్, టీన్ఆర్ జగదీశ్, శారద సురేష్ పెదొడ్డి రామకృష్ణ, డిఆర్ శ్రీధర్, నరహరి గౌడ్, మధు, ధరూర్ శ్రీను, తెలుగు శ్రీనివాసులు, రామకృష్ణ, రఘురెడ్డి, ఈశ్వర్, కొండపల్లి, రాధాక్రిష్ణ, సుధాకర్ రెడ్డి, ధరూర్, ఆనంద్, తిమ్మప్ప, రవీందర్ రెడ్డి, రాము, పట్టణ కౌన్సిలర్లు, మండల ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న జడ్పి మాజీ చైర్మన్ సరిత, మున్సిపల్ చైర్మన్ కేశవ్, మాజీ జడ్పిటిసి పద్మావతి

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : కలెక్టర్

**ఆత్మకూర్ ఆగష్టు 9 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజలకు మె రుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వై ద్యులకు సూచించారు. శుక్రవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సందర్శించి పనులను పరిశీలించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రత గురించి పలు చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే ప్రభుత్వాసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్క వైద్యుడు విధిగా ఆచరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగే విధంగా ఆశ వర్కర్లు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ చుట్టూ ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లి ప్రజలకు, రోగుల కు పచ్చదనం పరిశుభ్రత పై కూడా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఆస్పత్రిలోని పలు రికార్డులను పరిశీలించి ఆయన సంతృ ప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్,మున్సిపల్ కమిషనర్ నాగరాజు,ఆత్మకూర్ తహశీల్దార్ రాజు,మండల ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులతో చర్చిస్తున్న జిల్లా కలెక్టర్

# దేవరకద్రలో ఘనంగా వాసవిమాత పల్లకిసేవ



అలంకరణలో వాసవిమాత అమ్మవారు

## అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

**దేవరకద్ర,ఆగష్టు 09 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేదమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారికి అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

**ఘనంగా కుంకుమార్చన..**

దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. లలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామృతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు.మహామంగళహారతి,ప్రసాదవితరణ తదితర కార్య క్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



వాసవిమాత అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

## సిపిఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

**సిపిఐ కార్యదర్శి ఆంజనేయులు**

**గద్వాల ఆగష్టు 9 ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జోగులాంబ గద్వాల జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు కోరారు. గద్వాల జిల్లా కేంద్రంలోని స్థానిక వాల్మీకి భవన్‌లో శనివారం ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభం కానుందని, ఈ యొక్క సమావేశానికి సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు హాజరవుతారని కావున సకాలంలో సభ్యులు సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జాతీయ అంతర్జాతీయ రాష్ట్ర రాజకీయ ఆర్థిక సామాజిక పరిస్థితులను వివరిస్తారని పేర్కొన్నారు.

## మారుమూలలలో ఫ్రైడే... డ్రైడే

**కార్యక్రమంలో పాల్గొన్న ఎపిఎం పారిజాతా రెడ్డి**



ఫ్రైడే, డ్రైడే ప్రోగ్రాంలో పాల్గొన్న ఏపీఎం పారిజాత, పిఎస్ నిర్మలదేవి

**గద్వాల ఆగష్టు 9 ప్రభాతవార్త:** ఫ్రైడే-డ్రైడేలో భాగంగా మారుమూల గ్రామంలో మహిళా సంఘాలు వారి ఇండ్లలోని కుండీలలో, టైర్లలో ఉన్న వ్యర్థనీటిని తొలగించడం జరిగిందని ఎపిఎం పారిజాతా రెడ్డి, పంచాయితీ కార్యదర్శి నిర్మలారెడ్డిలు తెలిపారు. వారి చుట్టుపక్కల ఉన్న పరిసర ప్రాంతాలను కూడా శుభ్రం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పారిజాత, సీసీ లక్ష్మినారాయణ, పీఎస్ విఓఏ కృష్ణవేణి, విఓ, ఓబీలు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**గద్వాల ఆగష్టు 9 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఈదమ్మ గుడి సమీపంలోని నూతన శ్రీ అనంత కన్వెన్షన్ హాల్ ను ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి ప్రారంభించారు. శ్రీ అనంత కన్వెన్షన్ హాల్ ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. శ్రీ అనంత కన్వెన్షన్ హాల్ ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. శ్రీ అనంత కన్వెన్షన్ హాల్ యజమాని జి.వేణుగోపాల్ ఎమ్మెల్యే కి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డం కృష్ణరెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, విజయ్, మురళి, రాజశేఖర్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఢీకొన్న డిసిఎం.. డ్రైవర్‌కు గాయాలు

**పెబ్బేర్ ఆగష్టు 9 ప్రభాతవార్త :** పెబ్బేరు హైవే పరిధిలోని పాలిటెక్నిక్ కాలేజ్ ముందు డిసిఎం స్టీరింగ్ ఇరగడం వల్ల లారీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డిసిఎం డ్రైవర్ శివాజీకి తీవ్ర గాయాలు అయ్యాయి వనపర్తి ఏరియా హాస్పిటల్ కి తరలించినట్టు పెబ్బేర్ ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు.



డిసిఎంలో ఇరుక్కున్న డ్రైవర్

## కూలిన మట్టిమిద్దె

**బాధితురాలిని ప్రభుత్వం ఆదుకోవాలి**

**మక్తల్ టౌన్,ఆగష్టు 09 ప్రభాతవార్త :** పట్టణంలో గత మూడు రోజులుగా వరుసగా వర్షం పడడంతో వినాయక్‌నగర్‌లోని ఓ ఇంటి మిద్దె కూలిపోయింది. ఇల్లు కూలిపోవడంతో బాధితురాలు శాంతబాయ్ కుటుంబం రోడ్డుపై పడ్డారు. రెండు గదులున్న మట్టిమిద్దె ఉన్న ఇంటిలో అక్కతోపాటు ఇద్దరు తమ్ముళ్లు, ఇద్దరు అన్నలు నివసిస్తున్నామని మాది పేద కుటుంబమని స్థానిక ఎమ్మెల్యే, మున్సిపాలిటీ, స్థానిక అధికారులు, మా నిరుపేద కుటుంబ సభ్యులను ఆదుకోవాలని తెలిపారు. మట్టిమిద్దె తెల్లవారుజామున కూలిపోవడంతో ఎవరికి ప్రమాదం జరగలేదని బాధితురాలు తెలిపారు.

## నూతన తహసీల్దార్‌గా సతీష్‌కుమార్



నూతన తహసిల్దార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్,ఆగష్టు 09 ప్రభాతవార్త :** మండల నూతన తహసిల్దార్‌గా సతీష్‌కుమార్ నేడు బాధ్యతలు స్వీకరించారు. గతకొన్ని రోజులుగా ఇక్కడ పని చేస్తున్న సువర్ణరాజు స్థాయి బదిలీ కారణంగా ఆ స్థానంలో సతీష్‌ను మక్తల్‌కు నియమించడం జరిగింది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా మక్తల్‌టౌన్ కాంగ్రెస్‌పార్టీ టౌన్ అధ్యక్షులు రవికుమార్ కాంగ్రెస్ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్,బండారిశేఖర్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు**

**ఇటిక్యాల ఆగష్టు 9 ప్రభాతవార్త :** ఇటిక్యాల ఎర్రవల్లి మండలాలకు సంబంధించి మంజూరైన కళ్యణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులను శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు సింగల్ విండో చైర్మన్ రంగారెడ్డి. మండలాల తాహసిల్దార్లు నరేందర్, ధరణిషా, ఆర్ఐ భీమ్ సేన్ రావు, షంషీర్‌లతో కలిసి మహిళా లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి. షాద్ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఇటిక్యాలకు 27. ఎర్రవల్లి మండలానికి 52 మందికి చెక్కులు మంజూరు కాగా వాటిని ఎమ్మెల్యే విజయుడు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హనుమంత్ రెడ్డి, పరమేశ్వర రెడ్డి, మాజీ జోగులాంబ ఆలయ చైర్మన్ బాలకృష్ణా రెడ్డి, జిల్లా మత్స శాఖ సంఘం అధ్యక్షులు గోపాల్, రంగా రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చంద్రహాస్ రెడ్డి, కిషోర్, రవి ప్రకాష్, గోవర్ధన్ రెడ్డి ఆయా గ్రామాల మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



ఇటిక్యాలలో కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు

## పేటలో నాలుగోరోజు న్యాయవాదుల నిరసన

**నారాయణపేట టౌన్,ఆగష్టు 09 ప్రభాతవార్త :** జనగామలో ఇద్దరు న్యాయవాదులపై పోలీసులు దాడి చేయడాన్ని నిరసిస్తూ వరుసగా నాలుగో రోజు శుక్రవారం రాష్ట్ర న్యావాదుల జెఏసి పిలుపు మేరకు నారాయణపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. జనగామలో ఒక కేసు విషయంలో న్యాయవాదులు కవిత, అమృత రావు,సిఐ,ఎస్సై సిబ్బంది వారిపై సోమవారం దాడిచేసి దుర్భాషలాడడాన్ని బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. బార్అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్‌గౌడ్,ఉపాధ్యక్షుడు నందు నామాజీ,ప్రధానకార్యదర్శి మాట్లాడుతూ న్యాయవాదులపై దాడి చేసిన సిఐ, ఎస్సై, సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో న్యాయవాదులపై దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక పటిష్ట చట్టం తీసుకురావాలని కోరారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి భీంరెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, న్యాయవాదులు సీతారామారావు, మదన్, నారాయణ, రాజవర్ధన్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, సతీష్‌గౌడ్, మహబూబ్‌అలీ, కూర్మన్నగౌడ్, ప్రవీణ్ నామాజీ, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**నారాయణపేట టౌన్,ఆగష్టు 09 ప్రభాతవార్త :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ పక్కాగా సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ ప్రజలకు సూచించారు. శుక్రవారం ఉదయం ధన్వాడ మండలం పర్దీపూర్ గ్రామానికి చెందిన పి. రాజుకు సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు అయిన 12 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాలను హక్కుగా వినియోగించుకోవాలని అన్నారు. అనారోగ్యంతో చికిత్స పొందిన రవికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందిచేందుకు సహకరించిన కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ నందునామాజీ, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



నాగూరావు నామోజీకి వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

## వన సంరక్షణతో కాలుష్య నివారణ:ఎంపిడిఓ

**లింగాల,ఆగష్టు 09 ప్రభాతవార్త :** వన సంరక్షణతో కాలుష్య నివారణ సాధ్యమని ప్రతి ఒక్కరూ చెట్లను సంరక్షించాలని ఎంపిడిఓ ఆంజనేయులు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని సూరాపూర్ గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం 5వ రోజు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత తదితర కార్యక్రమాలలో పాల్గొని ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, వన సంరక్షణ, ప్లాస్టిక్ నిషేధం, సీజన్ వ్యాధుల నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించే విధంగా ఆదేశించారు.కార్యక్రమంలో ఎంపిఓ చంద్రశేఖర్, ఏపిఓ హిమాంఅలీ, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సూరపూర్ గ్రామంలో మొక్కలు నాటుతున్న ఎంపిడిఓ, గ్రామస్తులు

## గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

**సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి**

**వీపనగండ్ల ఆగష్టు9 ప్రభాతవార్త:** మండలంలోని గోపాల్‌దిన్నె గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం గోపాల్‌దిన్నె గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో సమస్యలను అధ్యయనం చేసి గ్రామపంచాయతీ కార్యదర్శికి శుక్రవారం నాడు వివరణ ఇచ్చినట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొడ్ల బాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో రోడ్లపై మురుగు నీరు చేరి గుంతలుగా మారాయని, రోడ్ల పక్కన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్ల మీద మురికి నీరు చేరి దోమలు ఎక్కువగా ఉండడం ద్వారా ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు.రోడ్లులేని దగ్గర సిసిరోడ్లు నిర్మించాలని, రోడ్ల ఇరువైపులా కాలువలు ఏర్పాటు చేయాలని, లేదా అండర్ డ్రైనేజీ వ్యవస్థ ఉండాలని వారన్నారు. గ్రామంలో అనారోగ్యాలకు గురవుతున్నారు కాబట్టి మెడికల్ క్యాంపు నిర్వహించాలని వారు కోరారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, గ్రామ నాయకులు నరసింహ, చంద్రయ్య, కురుమయ్య, కృష్ణయ్య, రాముడు, మల్లేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పై చేరిన మురికి నీటిని చూయిస్తున్న సిపిఎం గ్రామ కమిటీ

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీలో అవమానం

**కొండేరు గ్రామ మాజీ ప్రజా ప్రతినిధి సూచనతోనే ఎమ్మెల్యే చెక్కులు ఇవ్వకుండా అవమానించారు.. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఆరోపణ**

**ఇటిక్యాల ఆగష్టు 9 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం చెక్కుల పంపిణీ చేసేందుకు అల్లంపూరు ఎమ్మెల్యే విజయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు గ్రామాల ప్రజలకు చెక్కులను పంపిణీ చేసిన కొండేరు గ్రామ లబ్ధిదారులకు చెక్కులు మంజూరు కాగా ఇందులో గ్రామ మాజీ సర్పంచు సూచనతో కొంతమందికి ఇచ్చారని మా చేతుల మీదుగా కూడా ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను కోరగా కొండేరు మాజీ సర్పంచు సూచన వల్ల మిగిలిన కొందరికి చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే చేయకుండా లబ్ధిదారులను అవమానించారని కొండేరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పోతురాజు సోమనాద్రి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్ విలేకరుల సమావేశంలో ఆరోపించారు. మండల పరిషత్తు సమావేశపు గదిలో చెక్కుల పంపిణీలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే విజయుడు కు కాంగ్రెస్ నాయకులకు వాగ్వివాదం చోటు చేసుకోవడంతో చెక్కుల పంపిణీ చేయకుండా మాజీ సర్పంచు సూచనతో ఎమ్మెల్యే నిలిపివేశారని వారు ఆరోపించారు. ఇక్కడికి లబ్ధిదారులను పిలిపించారని ఇకనైనా వారికి చెక్కులను ఇవ్వకుండా ఎమ్మెల్యే నాయకులు చేయడం .అలాగే లబ్ధిదారులను అవమానించడమే నని ఇలా చేయడం మంచి పద్ధతి కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మద్దిలేటి యాదవ్ రాజకుమార్ బజారన్న, ఈదన్న నాయుడు ,బ్రహ్మేశ్వర నాయుడు తదితరులు పాల్గొన్నారు .



కొండేరు గ్రామంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ నిలిపివేతపై విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

# రోడ్డుకు ఇరువైపులా రెవెన్యూ ప్లాంటేషన్ చేయాలి

**అమరచింత మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛదనం పచ్చదనంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించిన జిల్లా కలెక్టర్**

అమరచింత ఆగష్టు 9 ప్రభాతవార్త : లే అవుట్ లోని 10 శాతం స్థలం, రోడ్డుకు ఇరువైపులా రెవెన్యూ ప్లాంటేషన్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయం దారిలో సైతం పిచ్చి మొక్కలు తీయించి మొక్కలు నాటించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అమరచింత మున్సిపాలిటీలో చెత్త సేకరణ వాహనాలకు జి.పి.ఎస్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని, చెత్త వాహనం ఎక్కడ వెళుతుందో ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చని మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ ను చూపించారు. మున్సిపాలిటీలో ఉన్న కొన్ని సమస్యలను వార్డు సభ్యులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాలో సమస్య వచ్చినప్పుడు తాగు నీటికి ఇబ్బందులు ఏర్పడుతుందని, బోర్లు వేసేందుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. చెత్త సేకరణ వాహనాల సంఖ్య పెంచాలని, ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి ఆదేశించాలని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అదేవిధంగా వనపర్తి బస్ డిపో నుండి ఆత్మకూరు వరకే బస్సు వస్తుందని, అమరచింత వరకు వచ్చే విధంగా డిపో మేనేజర్ ను సూచించాలి అని కోరారు. స్పందించిన కలెక్టర్ డి.యం తో చర్చిస్తామని తెలిపారు. అంతకు ముందు చేనేత కార్మికుడు దేవరకొండ లచ్చన్న ఇంటిని సందర్శించారు. చేనేత దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహీత అయిన లచ్చన్న ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి మగ్గాలను పరిశీలించారు.

అనంతరం కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరగా పూర్తి చేయాలని, తాగు నీటి నల్లాలు, మరుగుదోడ్ల నిర్మాణం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సింగం పేట గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ పచ్చదనంతో భాగంగా మొక్కను నాటారు. గ్రామ నర్సరీ, డ్రైడే పనులను పరిశీలించారు. ప్రత్యేక అధికారులు మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జయచంద్ర మోహన్, ప్రోగ్రాం అధికారులు డా.సాయినాథ్ రెడ్డి, డా.పరిమళ, రమేష్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



అమరచింతలో పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్



అమరచింత డిఎంఆర్ ప్రభుత్వ వైద్యాశాల ను పరిశీలిస్తున్న కలెక్టర్

## వనపర్తి పాత బస్టాండ్‌కి పూర్వవైభవం..

**మరమ్మత్తుల కోసం 9.4 లక్షలు మంజూరు.. వ్యాపారస్తులకు ఆగష్టు 31 నిర్ణీతగడువు**

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు 9 ప్రభాతవార్త :** వనపర్తి పాత బస్టాండ్ రాజీవ్ చౌక్‌లో పురాతనమైన కాలం నుండి నడుస్తున్న బస్టాండ్ ను కొంతకాలంగా నిరుపయోగంగా ఉన్నది. దానిని ఆర్టిసి అధికారులు ప్రైవేటు వ్యక్తులకు కొంత కాలంతో పాటు లీజుకు ఇవ్వడం జరిగింది. దానిని మరల పూర్వ వైభోగం తీసుకురావడానికి అధికారులు అక్కడ ఉన్న వ్యాపారస్తులకు నోటీసులు పంపించి వారికి ఆగష్టు 31 నిర్ణీత గడువు కాలంనాటికి ఖాళీ చేయాలి అని నోటీసులు పంపించా రు. నిర్ణీత సమయం లోపల కాలి చేయవలసి ఉంటుంది, లేనియెడల దానిని అక్కడి నుంచి తొలగించడం జరుగుతుంది, పాత బస్టాండ్ నిర్మాణం కొరకు 9.4 లక్షలు మంజూరు అయ్యాయి త్వరలోనే కొత్త టెండర్లను పిలిచి దానిని నిర్మాణం చేపడతాం. పాత బస్టాండ్ రోడ్ మార్గం ద్వారా దాదాపుగా ప్రతి దినం 28 బస్సులు ఈ రూట్లో తిరుగుతున్నాయి. 1500 నుంచి 2000 మంది వరకు ప్రయాణానికి సులువుగా వెళ్లడానికి సౌకర్యవంతంగా రాబోతుంది. పాత బస్టాండ్ నుంచి ఆత్మకూరు, మహబూబ్‌నగర్, హైదరాబాద్ మార్గాలకు వెళ్లే ప్రయాణికుల కల త్వరలో కాబోతుంది...వనపర్తి ప్రజల ఆకాంక్ష మేరకు ప్రయాణికుల రద్దీ తగ్గిండచం కోసం పాత బస్టాండ్ ను తిరిగి ఉపయోగంలోకి తీసుకురావాలి అని తెలంగాణ ఆర్టీసి దాదాపుగా 9.4 లక్షల రూపాయలను మంజురు చేశారు, దీనిని త్వరలోనే మా ఆధీనం తీసుకొని మరమ్మతులు చేపట్టి ప్రజలకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతాం.



వి.వేణుగోపాల్ వనపర్తి ఆర్టీసి డిపో మేనేజర్



పాత బస్టాండ్ స్థలం లో ఉన్న చైనా బజార్

## బిజెపి విధానాలపై పోరాడుదాం

**ఆగష్టు 14 వరకు కేంద్ర వ్యతిరేక విధానాలపై నిరసనలు, ప్రదర్శనలు.. ఆల్ ట్రేడ్ యూనియన్స్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 09 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆల్ ట్రేడ్ యూనియన్స్, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని కార్పోరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్ర్యాన్ని స్వావలంబనను తాకట్టు పెడుతున్నదని ఆరోపించారు. నిత్యం స్వదేశీ జపం చేస్తూ విదేశీ సంస్థలకు వంత పాడుతుందన్నారు. ఆగష్టు 9 నుండి 14 వరకు క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు చేయాలని ఆగష్టు 14 అర్ధరాత్రి వరకు జన జాగరణ నిర్వహించాలని జాయింట్ ప్లాట్‌ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయి. బిజెపి డౌన్ డౌన్, కార్పోరేట్ మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు ప్రజలు ప్రజాస్వామికవాదులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి నల్లవెలిల కురుమూర్తి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మాకం రామ్మోహన్ ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు వి. రాముల యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై. లక్ష్మయ్యలు పిలుపునిచ్చారు. ఇందులో ఏఐటియుసి రాష్ట్ర నాయకులు సురేష్, ఆనంద్, నరసింహ, సిఐటియు నాయకులు బి.చంద్రకాంత్, రాజ్‌కుమార్, ఐఎన్‌టియుసి నాయకులు మహేష్, కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హనుమంతు, సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, నాగర్‌కర్నూల్ జిల్లా సిఐటియు అధ్యక్షులు బి. ఆంజనేయులు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఆల్‌ట్రేడ్ యూనియన్ నాయకులు

## ఆదివాసి హక్కుల సాధనకు సేవలాల్ కృషి ..

**జిల్లా గిరిజన అభివృద్ధి సంస్థ అధికారి నృషిత**

**వనపర్తి రూరల్ ఆగష్టు 9 ప్రభాతవార్త :** ఆదివాసి హక్కుల సాధనకు వారి ఆరాధ్య దైవం సేవాలాల్ ఎంతగానో కృషి చేశారని జిల్లా గిరిజన అభివృద్ధి సంస్థ అధికారి నృషిత అన్నారు. శుక్రవారం ఘణపురం మండలం దొంతి కుంట తండా గ్రామపంచాయతీలో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. గిరిజనులకు ఆదివాసుల సంక్షేమ అభివృద్ధి కోసం ఎన్నో చట్టాలను ప్రభుత్వం తీసుకోచ్చిందని వివరించారు. గిరిజనులు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గిరిజనుల భూములను గిరిజ నేతరులు కొనడానికి లేదు ఒక వేళ కొన్నట్లయితే వారిపై క్రిమినల్ కేసులు అవుతాయి అని తెలియజేశారు. అదేవిధంగా విద్య ఉద్యోగాల్లో కూడా మంచి ప్రయోజనాలు ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తమ హక్కులు కాపాడుకోవాలని అదే మాదిరిగా కోర్టులో కూడా ఉచితంగా న్యాయం పొందే అవకాశం రాజ్యాంగం కల్పించాలని తెలియజేశారు. ఆదివాసులు తమ పిల్లల పురోభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యా బాధితులకు చట్టాలు అండగా ఉన్నాయని వాటిని వినియోగించాలని సూచించారు. సమాజ పురోభివృద్ధికి ఎన్నో చట్టాలు ఉన్నాయని ప్రజలకు వాటిని వివరించి అవగాహన కల్పించే అవసరముందన్నారు. భరణముకు సంబంధించి గృహ హింస చట్టాల గురించి ఉచిత న్యాయం గురించి రాజీమార్గం ద్వారా కేసులను జాతీయ లోక్ అదాలత్ పరిష్కరించుకోవచ్చు అన్నారు. 14-09-2024 నాడు రాజీమార్గం ద్వారా కేసులను జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని వనపర్తి జిల్లా కోర్టు ఆవరణలో జరిగే జాతీయ లోక్ అదాలత్ సివిల్, క్రిమనల్ కేసులను పరిష్కరించుకోవడం జరుగుతుంది. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఉత్తరయ్య, శ్రీదేవి కృష్ణయ్య చట్టాల గురించి అవగాహన కల్పించారు. గిరిజన సంస్థ అధికారి అయినా రంజోలి దిలీప్, ఆ సంస్థకు సంబంధించిన సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. సచ కేంద్రం నిర్వాహకురాలు కవిత మహిళల సమస్యల పరిష్కారానికి సచ కేంద్ర సేవలను వివరించారు. చెంచు జాతికి చెందిన రాజు, కృష్ణ, విద్యార్థులను సన్మానించారు.

## క్రీడలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

**పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్**

**అమరచింత ఆగష్టు 9 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ అన్నారు. శుక్రవారం అమరచింత మండల పరిధిలోని చంద్రఘడ్ గ్రామంలో నాగ పంచమి వేడుకల సందర్భంగా ఓపెన్ టు ఆల్ ఇన్విటేషన్ కబడ్డీ క్రీడలను ఆయన ప్రారంభించారు. అనంతరం వివిధ జిల్లాల నుంచి కబడ్డీ పోటీలకు వచ్చిన క్రీడాకారులను పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశవ్ నాగరాజు గౌడ్ డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు ప్రోత్సహించడానికి గ్రామాల్లో ఉన్న యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని క్రీడలు శరీరానికి ఎంతో దోహద పడుతుందని ఆరోగ్యకరంగా ఉంటారని ఆయన తెలిపారు. వివిధ జిల్లాల నుండి కబడ్డి క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు భోజన వసతి కబిడ్డీ డ్రెస్సు బహుమతులు దాతగా ముందుకోచ్చిన కేశం నాగరాజు గౌడ్ ను చంద్రఘడ్ గ్రామస్తులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మఖ్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేంద్రరెడ్డి ,అమరచింత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్ ,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పోసిరి గారి విష్ణు ,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు తౌఫిక్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హనుమంతు నాయక్ నిర్వాహకులు శివారెడ్డి జెసిబి ప్రభాకర్ నల్లారెడ్డి తిమ్మారెడ్డి సుధీర్ రెడ్డి, భీమ్ రెడ్డి గ్రామస్తులు యువకులు భారీగా పాల్గొన్నారు.



కబడ్డీ క్రీడలను ప్రారంభిస్తున్న కేశం నాగరాజు గౌడ్

## నూతన ఎస్పీని కలిసిన పెబ్బేర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పెబ్బేరు ఆగష్టు 9 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న రావుల గిరిధర్‌ని కలిసి శాలువా బుకేతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి, పెబ్బేరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకల వెంకట్ రాములు యాదవ్, రాంపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సహదేవుడు పాల్గొన్నారు.



ఎస్పీని సన్మానిస్తున్న పెద్ద నాయకులు

## ఆలయంలో ప్రత్యేక పూజలు

**మక్తల్,ఆగష్టు 09 ప్రభాతవార్త :** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని దండులో నాగుల చవితి సందర్భంగా పార్వతీ పరమేశ్వర ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గౌడి తిరుపతిరెడ్డి, ఆలయానికి నాగశేషుడు, ముఖద్వారము బహూకరించగా, వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మధుసూదన రెడ్డి,శాంతిరెడ్డి,రఘువర్ధన్‌రెడ్డి,బసంత్‌సింగ్, కరుణాకర్, అశోక్, రాజు, బాలు, సిద్ధు, రాము, ఆనంద్, మహిళలు పాల్గొన్నారు.

## ఉమా మహేశ్వరంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

**మక్తల్,ఆగష్టు 09 ప్రభాతవార్త :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అచ్చంపేట సమీపంలో ప్రసిద్ధి చెందిన ఉమామహే శ్వరంలో మక్తల్ మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ పి. నరసింహా గౌడ్ శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన హోమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## తెలంగాణ హైకోర్టు ఏజీపిగా ఆనంద్‌రెడ్డి

**గద్వాల ఆగష్టు 9 ప్రభాతవార్త:** తెలంగాణ హైకోర్టు అసిస్టెంటు గవర్నమెంట్ ప్లీడర్‌గా జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం కాపులకుంట గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మలిచేటి రాజీవ్‌రెడ్డి సోదరుడు మలిచేటి ఆనంద్‌రెడ్డి, నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.గద్వాల వాసి ఆనంద్‌రెడ్డికి హైకోర్టు ఏజీపీగా నియమితులవడం పట్ల ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



## ఘనంగా నాగుల పంచమి వేడుకలు..!!



పూజలు చేసున్న మహిళలు,బాలికలు

**భూత్పూర్,ఆగష్టు 9,ప్రభాతవార్త :** నాగుల పంచమి వేడుకలు శుక్రవారం భూత్పూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు,బాలికలు తలంటు స్నానాలాచరించి పాలు పంచామృతాలతో భూత్పూర్ పట్టణ కేంద్రంలో కొలువుదీరిన శివాలయానికి సమీపంలో వెలసిన నాగదేవతల పుట్టల్లో పోసి తమ భక్తి ప్రపత్తులను చాటుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.పట్టణ మున్సిపాలిటీ నాగదేవతల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేత

**చిన్నచింతకుంట,ఆగష్టు 09 ప్రభాతవార్త :** మండలంలోని మద్దూరు గ్రామానికి చెందిన గొల్ల రితిక బీటెక్ సెకండియర్ చదువుతుంది. స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన రెడ్డిని ల్యాప్‌టాప్ అందజేసి సాయం చేయాలని విజ్ఞప్తి చేయగా శుక్రవారం తన స్వగృహంలో విద్యార్థిని రితికకు ల్యాప్‌టాప్ అందజేశారు. ఉన్నత చదువుల్లో రాణించి అటు తల్లిదండ్రులు ఇటు ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే విద్యార్థినికి సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రదీప్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, గొల్ల మహేందర్, బాలవర్ధన్, గొల్ల కృష్ణయ్య ఉన్నారు.



విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేస్తున్న దృశ్యం

## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 09 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రబోయి పిలుపునిచ్చారు. పాలమూరు యూనివర్సిటీలో పరిపాలన భవనం పరిసర ప్రాంతాలలో వనమహోత్సవ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, జిల్లా ఫారెస్టు అధికారి సత్యనారాయణ, ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ చంద్రయ్యలకు రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి, అధికారులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని, వాతావరణ సమతుల్యత కాపాడిన వాళ్లవుతామని అన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ ఎన్ని పిజి కోర్సు ఉన్నాయని, పిజి తరువాత మీ లక్ష్యాలు ఏమిటి అని, చదువుకునేటప్పుడే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని, అది సాధించే విధంగా కృష్టపడాలని, మరోసారి యూనివర్సిటీకి వస్తానని అన్నారు. రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ వైస్ ఛాన్సలర్ అహ్మద్ నదీమ్ సూచన మేరకు పియులో వన మహోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేశామని, ఏటా ప్రభుత్వం ప్రకటించే బడ్జెట్ కేటాయింపులో యూనివర్సిటీకి మరిన్ని నిధులు మొక్కల సంరక్షణ కొరకు పది లక్షల నిధులు మంజూరు అయ్యేటట్లు కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డా.రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ డా. చంద్రకిరణ్, వైస్ ప్రిన్సిపాల్ డా. కృష్ణయ్య, అధ్యాపకులు డా. కుమారస్వామి, డా.కిశోర్, డా. అర్జున్‌కుమార్, డా. రాజశేఖర్, గాలెన్న, డా. చిన్నాదేవి, పిఆర్‌ఓ రవికుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వెంటేశ్వర్లు, సూపరిటెండెంట్ రవిందర్, సూర్య, సంతోష్, రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్యాంకుల వద్ద రైతులకు తప్పని ఇబ్బందులు

**నారాయణపేట టౌన్,ఆగష్టు 09 ప్రభాతవార్త :** రైతు రుణమాఫీలో బ్యాంకుల వద్ద గందరగోళమైన పరిస్థితి ఉందని రైతులకు ఇబ్బందులు తప్పడం లేదని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా నాయకులు అన్నారు. అధికారులు సహకరించాలని లేని ఎడల రైతులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందన్నారు. బ్యాంకుల వద్ద రైతులు పడుతున్న ఇబ్బందులను వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని శుక్రవారం జిల్లా కేంద్రంలోని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లాశాఖ కార్యాలయంలో వివిధ మండలాల భారతీయ కిసాన్‌సంఘ్ మండల అధ్యక్షులుచే సమావేశమై చర్చించడం జరిగిందన్నారు. చాలామంది రైతులకు రుణమాఫీ రాలేదన్నారు. రేషన్‌కార్డుకు సంబంధం లేకుండా రుణమాఫీ చేయాలన్నారు. కుటుంబంలో ముగ్గురు, నలుగురు వ్యక్తులు ఉన్న ఒక్కరికే రుణమాఫీ వర్తించడం జరిగిందన్నారు. పూర్తి వివరాలను వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. మా దగ్గరికి వచ్చిన అకౌంట్లు మాత్రమే మేము రెన్యువల్ చేసి రైతుల అకౌంట్లో డబ్బులు వేస్తామని చెప్పి బ్యాంకు అధికారులు తెలపడం జరుగుతుందన్నారు. బంగారుపై రుణాలు కూడా వ్యవసాయ పాస్ బుక్కులపై అనుబంధంగా తీసుకోవడం జరిగిందని వారికి కూడా రుణమాఫీ వర్తించే విధంగా చూడాలన్నారు. ఐదు సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న రుణాలను మాఫీ చేస్తున్న సందర్భంగా రైతు విముక్తి కావాలని ఆర్థికంగా ఎదిగేయడానికి మళ్లీ రుణ సదుపాయం కల్పించాలన్నారు. కార్యక్రమంలో వివిధ మండలాల భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

## రైతులు తగు మోతాదులో యూరియా వాడాలి

**వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి**

**లింగాల,ఆగష్టు 09 ప్రభాతవార్త :** రైతులు తగు మోతాదులో యూరియా వాడాలని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో రైతులకు యూరియా పంపిణీ పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ మండలంలోని మొక్కజొన్న సాగు 12650 ఎకరాల్లో ఉందని తెలిపారు. కురుస్తున్న వర్షాలకు రెండవ విడతగా పంటలకు యూరియా వేస్తున్నారని తెలిపారు. యూరియా 80 టన్నుల యూరియా అందుబాటులో ఉందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు ఎలాంటి యూరియా కొరత లేదని, ఎప్పటికప్పుడు యూరియా అందుబాటులో ఉంటుందన్నారు. అధిక మొత్తంలో యూరియా వాడకుండా తగు మోతాదులో ఎకరానికి మొక్కజొన్న పంటకు ఒక బ్యాగు మాత్రమే వాడాలని సూచించారు. అధిక మొత్తంలో యూరియా వాడడంవల్ల దిగుబడి తగ్గుతుందన్నారు. యూరియా కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు తీసుకుని రావాలన్నారు.

## పార్లమెంటులో పాలమూరు

## ఎంపి డికె అరుణమ్మ ప్రసంగం పట్ల హర్షం

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్**

**నారాయణపేట టౌన్,ఆగష్టు 09 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ ఎంపిగా తొలిసారి పార్లమెంట్ లో మాట్లాడిన ఎంపి అరుణమ్మ ప్రసంగం హర్షణీయమని జిల్లా బిజెపి అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తొలి సమావేశాల్లోనే పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం రావడంతో ఆమె చేసిన ప్రసంగం ఆకట్టుకుందన్నారు. 2047 కల్లా ప్రధాని మోడీ వికసిత్ భారత్ సంకల్పం నెరవేరుతుందన్న నమ్మకం కలిగించాలని అన్నారు. ఒక విజనరీ నాయకుడు ప్రధాని నరేంద్రమోడీ ఆశీస్సులతో నేను మహబూబ్‌నగర్ ఎంపిగా గెలిచానని చెప్పడం ఆమె హుందాతనాన్ని చాటిందన్నారు. నారాయణపేట జిల్లాలో సైనిక్ స్కూల్ ఏర్పాటు ఆవశ్యకతను కేంద్ర దృష్టికి తీసుకెళ్లిన అరుణమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఎక్లాస్‌పూర్ వద్ద 50 ఎకరాల్లో ఈ సైనిక్ స్కూల్ ఏర్పాటు కోసం సర్వే ప్రక్రియ పూర్తయిందని చొరవ చూపి సైనిక్ స్కూల్ ఏర్పాటు వేగవంతం చేయాలని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కోరారు.

## మహబూబ్‌నగర్ డిఐఈఓగా ఉమా మహేశ్వర్

**బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఇంటర్మీడియట్ అధికారి.. వరంగల్ జిల్లాకు బదిలీపై వెళ్లిన శ్రీధర్ సుమన్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 09 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా నూతన డిఐఈఓగా శుక్రవారం గంగిశెట్టి ఉమా మహేశ్వర్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు జిల్లా ఇంటర్ విద్యాధికారిగా డా. శ్రీధర్ సుమన్ బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా శ్రీధర్ సుమన్ వరంగల్ జిల్లా ఖానాపూర్ కళాశాలకు బదిలీ కావడం వల్ల వరంగల్ జిల్లా ఇంటర్ విద్యాధికారిగా నియమించబడ్డారు. ఇందులో భాగంగా జడ్చర్ల (కో ఎడ్యుకేషన్) జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఉమా మహేశ్వర్‌కు ఇంటర్ విద్యాధికారి బాధ్యతలు అప్పగించారు. ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ పోస్టులో బాధ్యతలు స్వీకరించి, జిల్లా కలెక్టర్‌కు ఇంటర్ విద్య అధికారులకు తగు నివేదికలు పంపించినట్లు తెలిపారు.

## చదువుల ముందు అడుగు వేయాలి

**ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితాదేవి**

**గద్వాల ఆగష్టు 9 ప్రభాతవార్త:** విద్యార్థినిలు కష్టపడి, ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితాదేవి అన్నారు. ఆదివాసీల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మధ్యాహ్నం మండల పరిధిలోని వీరాపురం గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల బాలికల, కళాశాల, పాఠశాలల్లో న్యాయ విజ్ఞన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితాదేవి మాట్లాడుతూ హరిజనులు, గిరిజనులు అనే తేడా రానివ్వనని, అందరికి సమానంగా బ్రతికే హక్కు ఉందన్నారు. బాగా చదివి తల్లి దండ్రులకు, పాటశాలకు మంచి పేరు తీసుకురావాలని, భావితరాలకు మీరే పునాదులు అన్నారు. చిన్న వయస్సులో పెళ్లి చేసుకుని ఇబ్బందులు పడవద్దని, ఇంటర్ మీడియట్ సదుపాయాన్ని ఉపయోగించుకుని ఉన్నత స్థితికి చేరాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి పవన్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శివప్రసాద్, యశోద, ప్రిన్సిపల్ వనజ, అడ్వకేట్ లక్ష్మణ్ పి.లక్ష్మయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రధానం

**- స్వచ్ఛందనం - పచ్చదనంపై వ్యాసరచన పోటీలు**

**- మొదటి బహుమతి పొంది అయ్యవారిపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థిని**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 9, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా ఈనెల 5న నిర్వహించిన పాఠశాల స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులకు ఈనెల7న మండల స్థాయి పోటీలు నిర్వహించారు. మిడ్జిల్ మండల స్థాయి పోటీల్లో ఉపన్యాసంలో జెడ్పీ హెచ్‌ఎస్ అయ్యవారిపల్లి విద్యార్థిని ప్రవళిక మొదటి స్థానం సాధించింది. అలాగే వ్యాసరచనల్లో కూడా ఇదే పాఠశాల నుంచి బి అచల మొదటి స్థానం సాధించింది. జిల్లాలోని అన్ని మండలాల నుంచి మొదటి స్థానం సాధించిన విద్యార్థులకు శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. జిల్లా స్థాయి పోటీల్లోనే వ్యాసరచనలో మిడ్జిల్ విద్యార్థిని అచల మొదటి స్థానం సాధించడంతో కలెక్టర్ విజయేంద్ర బోయి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అదేవిధంగా అన్ని ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు కలెక్టర్ అభినందించారు. ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థిని హెచ్‌ఎం సుధాకర్, ఏపీసీ చైర్మన్ లక్ష్మమ్మ , ఉపాధ్యాయులు అనంతరెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి,నిర్మల,నరసింహస్వామి,అనంతరెడ్డి, ప్రాణేశ్‌రావు, అబ్దుల్లా,చక్రవర్తుల రమణాచార్యులు విద్యార్థినని అభినందించారు.



అఖిలను ప్రశంసిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

# స్వచ్ఛదనం - పచ్చదనంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**కళ్యాణ లక్ష్మి ఆడపిల్లలకు ఓ వరం .. దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**

**కొత్తకోట ఆగష్టు 9 ప్రభాతవార్త :** స్వచ్ఛదనం –పచ్చదనం లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత, గ్రీనరీ పెంపు లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ పరిశుభ్రత, గ్రీనరీ పెంపు లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రాంభించిందని , ఈ మహోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు. విద్యార్థులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. గ్రీనరీ పెంచే దిశగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పూర్తి స్థాయిలో సంరక్షించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలలో మురుగు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలని, తద్వారా వర్షాకాలంలో రోగాల బారిన పడకుండా ఉండవచ్చని వివరించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రతి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి ఓ వరం లాంటిదని అన్నారు. తదనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో కొత్తకోట , మదనపురం మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిచుపల్లి, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, కృష్ణారెడ్డి, బోయేజ్, మిషేక్, సుభాష్, శేఖర్ రెడ్డి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, బాలకృష్ణ, గొల్లబాబు, నరేందర్ సాగర్, మేస్త్రి శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వలస కూలీలపై గుంపు మేస్త్రీ దాష్టీకం..

**తప్పించుకున్న భర్త, వలస కూలీగానే భార్య తల్లికోసం కుమారుని ఆవేదన**


తల్లికోసం ఎదురుచూస్తూ అనారోగ్యం పాలైన నవీన్

**బిజినపల్లి, ఆగష్టు 09 ప్రభాతవార్త :** వలస కూలీలకు పాలమూరు కూలీలని పేరు. వీరు ఉండని ప్రాంతం లేదు. వలస వెళ్లని కాలం లేదు. చేయని పని ఉండదు. ఉన్న ఊరిని, కడుపున పుట్టిన బిడ్డల్ని, కన్న అమ్మా, నాయనల్ని ఒదిలేసి, పనుల కోసం రాష్ట్రాలు దాటి వెళ్తే చేసిన అప్పు తీర్చేందుకు గుంపు మేస్త్రీల ఆగడాలతో ఆ కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయి. బిజినపల్లి మండలంలోని వట్టెం గ్రామానికి చెందిన తప్పెట రాములు ఎల్లమ్మ భార్యాభర్తలు. నిరుపేదలైన రాములు పొట్టకూటి కోసం ఎనిమిది నెలల క్రితం వనపర్తి జిల్లా అచ్యుతాపురం గ్రామానికి చెందిన గుంపు మేస్త్రీ రామస్వామితో వలస కూలీకి వెళ్లాడు. ఇంటివద్ద గర్భంతో ఉన్న ఎల్లమ్మకు కొడుకు జన్మించి మృతి చెందడంతో సొంత గ్రామానికి వచ్చిన రాములు, ఐదేళ్ల కుమారుడు నవీన్‌ను నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురం గ్రామంలో అత్తమామల వద్ద వదిలి గుంపు మేస్త్రీ దగ్గరకు తిరిగి వలస వెళ్లారు. కూలీ పనులు చేసేందుకు అడ్వాన్స్‌గా లక్ష 70 వేల రూపాయలకుగాను, లక్ష పదివేల రూపాయలకు తీసుకున్నట్లు రాములు తెలిపాడు. ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్, మహారాష్ట్రలోని షిర్డీ ప్రాంతాల్లో వలస కూలీలుగా భార్యాభర్తలు పని చేసినట్లు చెప్పాడు. తల్లిదండ్రుల కోసం అమ్మమ్మ వద్ద ఉన్న నవీన్ అనారోగ్యం పాలు కావడంతో తల్లిదండ్రులకు సమాచారాన్ని ఫోన్ ద్వారా అందించడంతో రాములు సొంత గ్రామానికి వెళ్లేందుకు గుంపు మేస్త్రీ రామస్వామిని కోరగా అందుకు నిరాకరించినట్లే విచారం వ్యక్తం చేశాడు. కొడుకుపై బెంగతో భార్యను వదిలి పనుల వద్దనుండి తప్పించుకు వచ్చినట్లు వివరించాడు. కుమారుడికి నాగరకర్నూల్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించానని ప్రస్తుతం కుమారుడు నవీన్ తల్లికోసం అలమటిస్తున్నాడని కుమారుడి బాధపై గుంపు మేస్త్రీకి వివరించిన పట్టించుకోకుండా కూలీ పనులకు రావాలంటూ ఆదేశిస్తున్నాడని చెప్పాడు. అటు అనారోగ్యం పాలైన కొడుకును వదిలి వెళ్లలేక, ఇటు మేస్త్రీ వద్ద ఉన్న భార్యను కొడుకు దగ్గరికి చేర్చలేక అష్టకష్టాలు పడుతున్న తన గోడును పట్టించుకోవాలని రాములు అధికారులను కోరుతున్నాడు. ఇప్పటికే పనిచేసిన కూలీ డబ్బులను తీసుకోవాలని తిరిగి చేసిన అప్పును రూపాయలతో సహా చెల్లిస్తానని వేడుకుంటున్నాడు. వలస కూలీలుగా ఇబ్బందులకు గురైన తమ జీవితాలతో, బలహీనతలతో చెలగాటమాడవద్దని వేడుకుంటున్నాడు.

# గిరిజనులు అభివృద్ధి వైపు అడుగులు వేయాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమేష్‌బాబు**

**బిజినపల్లి,ఆగష్టు 09 ప్రభాతవార్త :** నాగరిక ప్రపంచానికి దూరంగా జీవనం సాగించే గిరిజనులు అభివృద్ధి వైపు అడుగులు వేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమేష్‌బాబు అన్నారు. గంగారం పెద్ద తండాలో జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో భాగంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ గిరిజనులు అడవులు, ప్రకృతి పరిరక్షణలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దుకోవాలని, వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక వ్యవసాయ విధానాలను అవలంబించాలన్నారు. ప్రభుత్వాలు కల్పించే ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. న్యాయమూర్తి జి.సబిత మాట్లాడుతూ గిరిజనులు విద్యా ఉపాధి రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్య సంరక్షణ రెవెన్యూ అటవీ ప్రాంతానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా గిరిజనులు అటవి ప్రాంతానికి దగ్గరగా ఉండడంతో చిరుత పులులు సంచరించి పశువులను గొర్రెలపై దాడి చేస్తున్నాయని సమస్యను న్యాయమూర్తికి విన్నవించుకున్నారు. ఫారెస్టు రెవెన్యూ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గిరిజనులకు అందాల్సిన నష్టపరిహారాన్ని ప్రభుత్వం నుండి అందేలా చూడాలని ఆదేశించారు. తండాల్లో పూర్తిగా నిరుపేదలను గుర్తించి ఇండ్లు లేని వారికి పట్టా స్థలాలు ఇప్పించాల్సిందిగా తహసిల్దార్‌కు సూచించారు. పరిశుభ్రత ఆరోగ్య విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓ డా.వెంకట్‌దాస్ సిఐ కనకయ్యగౌడ్, తహసిల్దార్ శ్రీరాములు, న్యాయవాదులు మధుసూదన్‌రావు, శ్యాంప్రసాదరావు, చందర్, శ్రీరామ్, ఆర్య ఎస్సై నాగశేఖర్‌రెడ్డి, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ చంటి పంచాయతీ సెక్రెటరీ సురేష్ సంస్థ సిబ్బంది వేదిక కేశవరెడ్డి, రాజు, బాలరాజు పాల్గొన్నారు.

# చెట్టు లేకపోతే జీవమే లేదు.. జీవకోటి మనుగడకు చెట్టే మూలం

**స్వచ్ఛదనం-పచ్చదనం ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**


మొక్కలు నాటి నీరు పోస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

**అచ్చంపేట, ఆగష్టు 09 ప్రభాతవార్త:** జీవకోటి మనుగడకు చెట్టే ఆధారమని, చెట్టు లేకపోతే జీవమే లేదని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. చెట్టు లేకపోతే ఏ జీవి బ్రతకడానికి అవకాశంలేదన్నారు. జిల్లాలో 40లక్షల మొక్కలు నాటేలా లక్ష్యంగా పెట్టుకున్నామని, అందులో లక్ష్యాన్ని అనుగుణంగా మొక్కలు నాటామని, మిగిలిన మొక్కలు నాటే కార్యక్రమం కూడా కొనసాగుతుందన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం ముగింపులో భాగంగా ఆవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా, ఇరిగేషన్ స్థలాల్లో చెరువులు, నదుల్లో అటవీ భూముల్లో మొక్కలు నాటడానికి అనువైన స్థలాలు గుర్తించి మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగిస్తామన్నారు. చెట్లను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. భవిష్యత్తు తరాల కోసం చెట్లు నాటి వాటిని పరిరక్షిస్తే ప్రకృతిని పరిరక్షించినట్లుగా ఆయన పేర్కొన్నారు. పారిశుధ్య నిర్వహణ పచ్చదనం పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగష్టు 5 నుంచి 9వరకు స్వచ్ఛదనం-పచ్చదనంకార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనం పెంచేలా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.ప్రతిఒక్కరు ఒక మొక్కను నాటి సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఆర్డీఓ మాధవి, మున్సిపల్ కమిషనర్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# రాబోవు గ్రామ పంచాయితీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలి

**అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు**

**గద్వాల ఆగష్టు 9 ప్రభాతవార్త:** రాబోవు గ్రామ పంచాయితీ సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. శుక్రవారం కలెక్టర్ నర్సింగరావు అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్సు హాలులో ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఈ పంచాయితీ ఆపరేటర్లకు గ్రామపంచాయితీ ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో ఓటరు జాబితాను రూపొందించడం పట్ల ఎన్నికలు నిర్వహించే అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో రూపొందించిన ఓటరు జాబితా ఆధారంగా గ్రామపంచాయితీ ఓటరు లిస్టు తయారు చేయడం జరుగుతుందని, ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ టి పోల్‌లో గ్రామపంచాయితీ ఓటరు జాబితా నుండి వార్డుల వారిగా మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఎన్నికలు విధులు నిర్వహించనున్న ప్రతి ఒక్కరు ఎలక్షన్ పనులను నిబద్ధతతో, ప్రణాళిక బద్ధంగా చేసేందుకు పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, ఎట్టి పరిస్థితులలో పొరపాట్లు జరగకుండా టి పోల్ లో ఓటరు లిస్టు మెర్జింగ్ జాగ్రత్తగా చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిసీఈఓ కాంతమ్మ, జిల్లా పంచాయితీ అధికారి శ్యామ్ సుందర్, శిక్షణ అధికారి రమేశ్, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఈ పంచాయితీ అపరేటర్లు పాల్గొన్నారు.

# నిరుద్యోగ హక్కుల కోసం ఉద్యమించాలి: వెంకట్ రాములు

**కొత్తకోట ఆగష్టు 9 ప్రభాతవార్త :** నేటి యువత నిరుద్యోగ హక్కుల కొరకు ఉద్యమించాలని ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు వెంటక్ రాములు అన్నారు. గురువారం మధనపురం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో సర్వే చేసి, అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి కేంద్రంలో బీజెపి అధికారంలోకి వచ్చిందని ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండానే ఉన్న ఐటీ రంగంలో ఉద్యోగాలను ఉడదీస్తు నిరుద్యోగులతో చెలగాటమాడుతుందని ఆయన ప్రభుత్వం పై మండిపడ్డారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించక పోగా మతం పేరుతో కులం పేరుతో విడగొడుతూ యువతను చెడు మార్గం పట్టిస్తుందని ఆయన విమర్శించారు. దేశంలో యువత హక్కులను సాధించడానికి కులం మతం భేదం లేకుండా ఐక్యం చేసి నిరుద్యోగ వ్యతిరేకర విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని ఆయన ఈ ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పిఆర్‌డి జిల్లా నాయకులు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

అనంతరం డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక..!

అధ్యక్షులుగా హెచ్.సుధకర్, ప్రధాన కార్యదర్శి ఈ.నవీన్, ఉపాధ్యక్షులు బి.శంకర్, సహాయ కార్యదర్శి ఎం.సురేష్, కోశాధికారి కె. కార్తీక్ 15 మందితో కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

# వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి:ఎంపిడిఓ రమణరావు

**చిన్నంబావి,ఆగష్టు 09 ప్రభాతవార్త :** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తగా పాటించాలని ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో పరిశుభ్రతను పాటించి దోమలు, ఈగలు వాలకుండా చూడాలని ప్రతి శుక్రవారం ఫ్రైడేను డ్రైడేగా పాటించాలని మండల ఎంపిడిఓ రమణరావు అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం పచ్చదనం చివరిరోజు కార్యక్రమంలో భాగంగా డ్రైడే పాటించడం జరిగిందని, మండల పరిధిలోని వెల్టూరు, అయ్యవారిపల్లి, పెద్దమారు గ్రామ పంచాయతీలలో ఇల్లిల్లు తిరిగి గ్రామంలో ఉన్న అంగన్‌వాడి టీచర్స్, ఆశా వర్కర్లు, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఇంటి పరిసరాలు శుభ్రం చేసుకునే విధంగా, నీటి నిల్వలు లేకుండా చూసుకునేటట్లుగా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ దోమలు లేకుండా ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. అలాగే గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రమణరావు, ఎస్సై రమేష్, ఎంపిఓ రామస్వామి, పంచాయతీ కార్యదర్శులు, ఇజిఎస్ ఎపిఓ, టిఎలు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న కలెక్టర్ ఎమ్మెల్యే

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి..

(మొదటి పేజీ తరువాయి)

చూసుకోవాలని దాని వల్ల దోమలు విపరీతంగా చేరుతాయని వాటి ద్వారానే మనకు డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా జ్వరాలు వస్తాయని సూచించారు. ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించాలని వేడి పదార్థాలు మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సూర్య నారాయణ, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకెసిని, కౌన్సిలర్లు పద్మ అయ్యన్న, భరత్ భూషణ్, ఖాజామైనొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ డీకే అరుణను సన్మానించిన హర్యాణ గవర్నర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగష్టు 8, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సన్మానించారు. ఢిల్లీలో బీజేపీ ఎంపీలు రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి,నగేష్‌లతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ ఎంపీని సన్మా నించారు. ఎంపీగా తొలిసారి విజయం సాధించడమే కాకుండా సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో గెలవడం గొప్ప విషయమన్నారు.


ఎంపీ అరుణను సన్మానిస్తున్న గవర్నర్ బండారు దత్తాత్రేయ

## కప్పెటకు వీఐపీల తాకిడి..!!

**-ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన..ఆలయ ధ్వజస్తంభారోహణలు..**

**భూత్పూర్,ఆగష్టు 9,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం కప్పెట గ్రామంలో గ్రామస్థులు,యువకులు,స్థానిక ప్రజాప్రతినిధులు గడిచిన రెండ్రోజులుగా బొడ్రాయి ప్రతిష్టాపన,నూతన ఆలయంలో ధ్వజస్తంభారోహణ కార్యక్రమాలు ఘపంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా కప్పెటకు శుక్రవారం వీఐపీల తాకిడి పెరిగింది.గ్రామస్థులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్),మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్,మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డిలతో పాటు మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు మొల్గర నర్సింహులు గౌడ్, మాజీ వైస్ ఎంపిపి నరేష్‌గౌడ్ తో పాటు నాయకులు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లిలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ

**ఇటిక్యాల ఆగష్టు 9, ప్రభాతవార్త:** యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బి.వి శ్రీనివాస్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాష్ట్రస్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి ఆదేశాల మేరకు ఎర్రవల్లి చౌరస్తాలో జోగులాంబ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు .అలాగే మొక్కలను నాటారు రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి దీపక్ ప్రజ్ఞ నామినేషన్ వేశారని అధ్యక్షునిగా యువత గెలిపించుకోవాలని యువత ద్వారానే ప్రతిపక్ష పార్టీలను ప్రజల్లో లేకుండా చేయవచ్చని యూత్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో దీపక్ ప్రజ్ఞను గెలిపించుందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో అల్లంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జోగుల రవి సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు .

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**బిజినపల్లి,ఆగష్టు 09 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భూగర్భ జల జిల్లాశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి రమాదేవి కోరారు. మండల కేంద్రంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మొక్కలు నాటారు. రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కథలప్ప, ఎంపిఈఓ నరసింహులు, ఎపిఓ మల్లికార్జున్ పాల్గొన్నారు.

## మొక్కల రక్షణ అందరి బాధ్యత

**బిజినపల్లి,ఆగష్టు 09 ప్రభాతవార్త :** ఔషధ మొక్కల రక్షణ బాధ్యత విద్యార్థులు తీసుకుంటే భవిష్యత్తులో మనకు సంరక్షణగా నిలుస్తాయని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ పర్యావరణ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ విశ్వేశ్వరరావు విద్యార్థులకు వివరించారు. శాయిన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ ఎర్త్‌క్లబ్, యంగ్ ఎర్త్ లీడర్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పాఠశాలకు ఔషధ మొక్కలను ఇచ్చి పాఠశాల ప్రాంగణంలో మెడిసినల్ గార్డెన్ తయారు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిపూర్ణమైన ఆరోగ్యానికి, జ్ఞాపకశక్తి సామర్థ్యం మెరుగుదలకు ఉపయోగపడే ఔషద మొక్కల ప్రాధాన్యత గురించి ప్రోగ్రాం ఆఫీసర్ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, ఎర్త్‌క్లబ్ మెంటర్ రాజారెడ్డి, సిజిఆర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కొత్తపల్లి రవి,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన జీవన్

**బిజినేపల్లి,ఆగష్టు 09 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన మాకం ఆంజనేయులు లావణ్య దంపతుల కుమారుడు జీవన్‌కుమార్ ఏకకాలంలో ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. సాధించిన ప్రభుత్వ ఉద్యోగాల్లో మూడు గెజిటెడ్ ఉద్యోగాలు ఏఈఈ, ఏఈ, పిఎల్, గ్రూప్ 4, ఒక సెంట్రల్ ప్రభుత్వ ఉద్యోగం (ఎస్ఎస్‌సి జెఇ) ఒకే ప్రయత్నంలో ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన జీవన్‌కుమార్ తల్లిదండ్రులు, స్నేహితులు, గ్రామస్తులు అభినందించారు.